క్లుప్తంగా

6న గణేశ్ నిమజ్జనం

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో ఈనెల 6న గణేశ్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు చేపూరి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా నిమజ్జనం శనివారం జరుపుకోవాలని సూచించారు. ఆదివారం చంద్రగ్రహణం ఉండటంతో విగ్రహాలను నిమజ్జనం చేయవద్దన్నారు. 50 ఏళ్లుగా పట్టణంలో అనంత చతుర్థి రోజునే వినాయక నిమజ్జనం చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు మేర్గు సత్యనారాయణ, గాజుల వేణు, గుడ్ల శ్రీధర్, బైరగోని వెంకన్న గౌడ్, వేద పండితులు రేపాక రాజు శర్మ, ఆడెపు హరీశ్, పంతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల సంబరాలు

సిరిసిల్లటౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అందించే బిల్లును ప్రభుత్వం ఆమోదించడం దేశానికే ఆదర్శమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించడాన్ని హర్షిస్తూ గాంధీచౌక్‌లో పటాకులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, గడ్డం నర్సయ్య, గోలి వెంకటరమణ, రాగుల జగన్, ఆడెపు చంద్రకళ, కల్లూరి చందన, బొప్ప దేవయ్య, ప్రసాద్, అన్నల్‌దాస్ భాను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ నిధితో ప్రతిభా పురస్కారాలు



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందిస్తున్న మల్లేశం

సిరిసిల్లకల్చరల్: పట్టణానికి చెందిన కుసుమ మల్లేశం 1956లో పదో తరగతి టాపర్‌గా నిలిచాడు. హైదరాబాద్ మింట్ కాంపౌండ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదివి ఇంజినీర్‌గా ప్రభుత్వ ఉద్యోగం చేసి విరమణ పొందారు. పుట్టిన ఊరు రుణం తీర్చుకునేందుకు పెన్షన్ డబ్బుల్లోంచి కొంత మొత్తాన్ని పాఠశాలలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందజేస్తున్నాడు. ఏటా దీనిపై వచ్చే వడ్డీ డబ్బులతో ఆ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి ప్రతిభా పురస్కారం అందజేయాలని సంకల్పించాడు. ఈ మేరకు సోమవారం గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శివనగర్‌లోని కుసుమ రామయ్య జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు కేడీసీసీ బ్యాంకులో చేసిన రూ.1.5లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేశారు. హెచ్‌ఎం శారద, మోతీలాల్, కు మ్మరి మల్లేశం, మైలారం తిరుపతి, రవి, కుసుమ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్లకు మరమ్మతు చేయండి

ఎల్లారెడ్డిపేట: అకాలవర్షాలకు మండలంలో ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని పంచాయతీరాజ్ డీఈకి బీజేపీ నాయకులు సోమవారం విన్నవించారు. రోడ్లు ధ్వంసం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే మరమ్మతు చేయాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

గంభీరావుపేట: జిల్లాలో వరద బాధితుల కోసం రూ. 10లక్షలు మంజూరు చేసినందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి మండలకేంద్రంలో బీజేపీ నాయకులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కోడె రమేశ్, మాజీ అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు దేవసాని కృష్ణ, కృష్ణకాంత్ యాదవ్, వాజీద్ హుస్సేన్, మల్లేశ్ యాదవ్, విగ్నేష్‌గౌడ్, పత్తి స్వామి, లక్ష్మీపురం రాజుగౌడ్, సత్యనారాయణ, ఎలందర్, నాగరాజుగౌడ్, రాజిరెడ్డి, రవీందర్, మధు, తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

వేములవాడ: యూరియా కొరతతో రైతులుపడుతున్న ఇబ్బందిపై వేములవాడలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం మున్సిపల్ ఏరియాలోని ఫర్టిలైజర్ షాపుల వద్దకు చేరుకుని రోడ్డుపై నిరసన చేపట్టారు. పోలీసులు చేరుకుని వారిని అడ్డుకున్నారు. నాయకులు నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, గోస్కుల రవి, ఈర్లపల్లి రాజు, మారం కుమార్, శ్రీకాంత్‌గౌడ్, అంజత్‌పాష, అసద్, పోతు అనిల్, షాహిద్, ఉమర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూమి స్వాధీనం

వీర్నపల్లి: సాగులో ఉన్న భూములను పోలీసుల సమక్షంలో చదును చేసిన ఘటన వీర్నపల్లి మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఇరువై ఏళ్ల క్రితం పలువురు దళితులు వెంకట్రాయిని చెరువు సమీపంలోని భూమిలో సాగు చేసుకుంటున్నారు. ఈక్రమంలో ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలన్న ఆదేశాలు ఉన్నతాధికారుల నుంచి వచ్చాయి. దీంతో పోలీసుల సహకారంతో సోమవారం చదును చేయించారు. కొలతలు వేసి ప్రాథమిక నిర్ధారణ చేశారు. అక్కడికి చేరుకోవాలన్న బాధిత రై తులను ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రాహుల్‌రెడ్డి అడ్డుకున్నారు. దాదాపు రెండుగంటలపాటు ఆ రోడ్డుగుండా రాకపోకలు నిలిపివేశారు.

ఒర్రె విస్తరిస్తేనే కష్టాలు దూరం

- మండలకేంద్రంలో రూ.62లక్షలతో బ్రిడ్జి నిర్మాణం
- సగంవరకు ఒర్రెను మట్టితో పూడ్చి నిర్మాణ పనులు
- వంతెన డిజైన్‌ను మార్చాలని స్థానికుల డిమాండ్



రుద్రంగిలో నిర్మిస్తున్న వంతెన

రుద్రంగి: మండలకేంద్రంలోని ఒకటో వార్డు రామకిష్టాపూర్ పల్లె, మహాలక్ష్మికాలనీ, రుద్రంగి మధ్య ఒర్రెపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో ఏళ్లుగా వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఒర్రెపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.62 లక్షలు మంజూరు చేసింది. నిర్మాణ పనులు కూడా మొదలయ్యా యి. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి తమ కష్టాలు తీరుతాయని ప్రజలు సంతోషపడుతుంటే మరోవైపు పిల్లర్లు వేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా మట్టితో సగంవరకు ఒర్రెను నింపి ఒర్రె వెడల్పును తగ్గించి బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు. వర్షాకాలంలో ఉధృతంగా వచ్చే వరదతో ఒర్రె పక్కన ఉన్న తమ ఇళ్లు, కోతకు గురై కొట్టుకుపోతాయని, అధికారులు ఒర్రెపై నిర్మిస్తున్న బ్రిడ్జి నమూనాను మార్చి పిల్లర్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఒర్రె వెడల్పు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పిల్లర్లతో నిర్మించాలి



పిల్లర్లతో ఒర్రెపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా సగం వరకు ఒర్రెను మట్టితో పూడ్చి వెడల్పు తగ్గించడంతో వర్షాకాలంలో వరద ఉధృతికి ఒర్రె పక్కనున్న ఉన్న ఇళ్లు కూలిపోయి ప్రమాదం ఉంది. పిల్లర్లు వేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

– కర్రె బుచ్చవ్వ, మహిళ, రుద్రంగి

దారి మూసుకుపోతోంది



ఒర్రెపై కొద్ది దూరమే సైడ్ వాల్‌తో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మిగతా అంతా సైడ్ డ్రైన్ నిర్మాణం చేపట్టడంతో నేరుగా ఒర్రెలోంచి రోడ్డుపైకి వచ్చే ఇళ్లముందు దారి మూసుకుపోయి ఇళ్లకు దారిలేకుండా పోతుంది. పిల్లర్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

– చింతం ఎల్లవ్వ, రుద్రంగి

ఎలాంటి సమస్యా లేదు



మండలకేంద్రంలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణంతో ఎవరికి సమస్య తలెత్తదు. ఇంజినీర్ల సూచన ప్రకారమే నిర్మాణం చేపడుతున్నాం. ఒర్రె వద్ద మూలమలుపు ఉండి ఎల్ ఆకారంలో దారి ఉండడంతో వంతెనను ఇలా నిర్మిస్తున్నాం.

– మనోహర్, పీఆర్‌ఏఈ, రుద్రంగి

42 శాతం బీసీ బిల్లును ఆమోదించాలి



మాట్లాడుతున్న పర్శ హన్మాండ్లు

సిరిసిల్లటౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని గవర్నర్ ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ శాసనసభ తీర్మానించడం అభినందనీయమన్నారు. సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, ఎల్లారెడ్డిపేట మండలాధ్యక్షుడు కంచర్ల రాజు, నాయకులు చొక్కి కైలాసం, కొడం రవీందర్, సామల తిరుపతి, దండు శ్రీనివాస్, ఇల్లంతకుంట తిరుపతి, బూర ఆంజనేయులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధిగా దండు శ్రీనివాస్‌ను నియమించారు.

కోర్టు ఆర్డర్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు ఫిర్యాదు



తహసీల్దార్‌పై కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు ఫిర్యాదు చేస్తున్న బాధితురాలు

చందుర్తి: తమ వ్యవసాయ భూమి పట్టా చేయకుండా కోర్టు ఆర్డర్ ఉన్నా చందుర్తి తహసీల్దార్ ఉల్లంఘించి అక్రమంగా పట్టా చేశారంటూ మండలంలోని ఆశిరెడ్డిపల్లెకు చెందిన మాదిరెడ్డి భార్గవర్ధిని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆమె తెలిపిన వివరాలు. మండలంలోని తిమ్మాపూర్ రెవెన్యూ గ్రామపరిధిలోని సర్వే నంబర్ 448/డీ/1లో ఏ.24 గుంటలు, 448/సీ/1లో 1.25 ఎకరాలు తనపై ఉండగా.. మాదిరెడ్డి లక్ష్మి ద్వారా హైకోర్టులో స్టే ఆర్డర్ పొందినట్లు తెలిపారు. 2025 జూన్ 11 నుంచి సెప్టెంబర్ 2 వరకు స్టేను విధించారు. దీనిని పరిగణనలోకి తీసుకోకుండా పట్టా మార్పిడి చేశారని కలెక్టర్‌కు బాధితురాలు భార్గవర్ధిని ఫిర్యాదు చేశారు. ఈ పట్టా మార్పిడిలో మండలంలోని అధికార పార్టీకి చెందిన నాయకులు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. ఈక్రమంలోని మండలంలోని ఓ కీలక అధికారి సస్పెన్షన్‌కు గురవుతారనే ప్రచారంలో జరుగుతోంది.

సత్వర న్యాయానికి గ్రీవెన్స్ డే



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ మహేశ్ బి గీతే

సిరిసిల్ల క్రైం: బాధితులు తమ సమస్యలను నేరుగా వివరించి న్యాయం పొందేందుకు గ్రీవెన్స్ డే పనిచేస్తుందని ఎస్పీ మహేశ్ బి గీతే పేర్కొన్నారు. సమస్యల పరిష్కార లక్ష్యంగా, బాధితులకు భరోసాగా ఉండేందుకు జిల్లా పోలీస్ ఆఫీస్‌లో ప్రతీ సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నారు. వివిధ సమస్యలపై 32 ఫిర్యాదులు వచ్చాయి.

ఎస్జీఎఫ్ క్రీడల్లో ప్రతిభ



గంభీరావుపేట: గంభీరావుపేట మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడాపోటీల్లో లింగన్నపేట విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీల్లో రాణించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గంగారాం, వ్యాయామ ఉపాధ్యాయుడు నరేశ్ విద్యార్థులను అభినందించారు.

ఇసుక అక్రమ రవాణాదారుడి రిమాండ్

ఎల్లారెడ్డిపేట: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను మండల పోలీసులు సోమవారం సీజ్ చేశారు. ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపిన వివరాలు. మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన ఆలకుంట శివ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అనుమతిపత్రాలు లేకపోవడంతో పంచనామా నిర్వహించి ట్రాక్టర్‌ను ఠాణాకు తరలించారు. డ్రైవర్ శివను కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

సిరిసిల్ల అర్బన్ : సీపీఎస్‌ను రద్దుచేసి పాత పింఛన్ (ఓపీఎస్) విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) జిల్లా అధ్యక్షుడు ఎలిసాని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు మ్యాడారం హరికృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారయణ, ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట: వెల్జిపూర్ హైస్కూల్‌లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన తెలిపారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో ఇక్కడ ప్రిన్సిపాల్ ఐలయ్య, అధ్యాపకులు మురళి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో పంట ధ్వంసం

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో కోతులు పత్తిపంటపై దాడి చేయడంతో కాయలు రాలిపోయాయి. గ్రామానికి చెందిన దొడ్డ చంద్రయ్యకు చెందిన పత్తిపంటపై సోమవారం కోతులమంద దాడి చేసింది. రైతు చంద్రయ్య తనకున్న రెండెకరాలలో పత్తిపంటను సాగుచేస్తున్నాడు. పత్తి చేనులో పెరుగుతున్న కాయలను తెంపి పడేశాయి. పెద్ద సంఖ్యలో కోతులగుంపు రావడంతో సుమారు 20 గుంటల పత్తిలో కాయలను తెంపి పడేశాయి. గ్రామానికి చెందిన మరో రైతు మొక్కజొన్న చేనుపై దాడిచేశాయి. గ్రామంలో కొన్నేళ్లుగా కోతుల బెడద తీవ్రంగా ఉందని, అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

● సీఎం రేవంత్‌వి కుట్ర రాజకీయాలు

ఇల్లంతకుంట: సీబీఐ దర్యాప్తులు కేసీఆర్‌ను ఏమీ చేయలేవని, సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుతో కలిసి కుట్రరాజకీయాలు చేస్తున్నారని జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ సిద్దం వేణు అన్నారు. పొత్తూరులో ఆయన మాట్లాడారు. రైతులకు సాగునీరు అందించిన కేసీఆర్‌పై సీబీఐ దర్యాప్తు జరుపుతామనడం విడ్డూరమన్నారు. కదురు శేఖర్, గుంటి అంజయ్య, బండారి మహేష్, కోలరాజు, నవీన్, మహేందర్, నాగార్జున, మధు, తదితరులు పాల్గొన్నారు.

● బీఆర్‌ఎస్ నాయకుల పూజలు

బోయినపల్లి: మిడ్‌మానేరు ప్రాజెక్టులోకి చేరిన జలాలతో తెలంగాణ తల్లి, అమర వీరుల స్థూపం ప్రతిమలకు బీఆర్‌ఎస్ నాయకులు అభిషేకం కాళేశ్వరం– బంగారు పంటలు పండించే వరం తదితర ప్లకార్డులు ప్రదర్శించారు. నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జెడ్పీ చేర్‌పర్సన్లు న్యాలకొండ అరుణ, తుల ఉమ, సీనియర్ నాయకులు గూడూరి ప్రవీణ్‌తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

● బండలింగంపల్లిలో కొండచిలువ సంచారం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లి శివారులోని ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి కొండచిలువ సంచారం కలకలం రేపింది. మండల కేంద్రం నుంచి ద్విచక్ర వాహనదారులు బండలింగంపల్లికి వెళ్తుండగా రోడ్డుపై పెద్ద కొండచిలువ కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. ఈ విషయం గ్రామస్తులకు సమాచారం అందించడంతో కర్రలతో సంఘటన స్థలానికి చేరుకోగా.. అప్పటికే అది కనిపించకుండా పోయింది.

● రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ఎల్లారెడ్డిపేట: పదిర బస్టాండ్‌లో రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని బైక్ ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని యూ ఎక్స్ఛేంజ్‌లో ఉద్యోగం చేస్తున్న శంకర్ విధులు ముగించుకుని సోమవారం బైక్‌పై సిరిసిల్ల వెళ్తుండగా, పదిర బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతున్న మూర్తి వేణుగోపాల్ అనే వ్యక్తిని ఢీకొట్టాడు. ప్రమాదంలో గాయపడిన వేణుగోపాల్‌ను సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే యూరియా కొరత

ముస్తాబాద్: కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు అన్నారు. మండలంలోని పోతుగల్‌లో సీపీఐ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఓవైపు రైతులు యూరియా దొరక్క ఇబ్బందులు పడుతుంటే అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నాయకులు భూదయ్య, రాజు, చంద్రం, బాలయ్య, కిషన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

● ఉచిత వైద్యశిబిరం

సిరిసిల్లటౌన్: జిల్లాకేంద్రంలో ఎల్‌ఐసీ ఉద్యోగులు, సిబ్బంది, కస్టమర్లకు కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 120 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, ఎల్‌ఐసీ చీఫ్ మేనేజర్ జైకిషన్, ఏడీఎం రత్నావళి, హెచ్‌జీఏ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ అజిత్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

● బిల్లులు మంజూరు చేయాలి

సిరిసిల్లఅర్బన్: గత ప్రభుత్వ హయాంలో మండలంలోని సారంపల్లికి చెందిన 20 మంది స్థానికులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయి. అయితే ఇందులో పదిమంది వరకు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారు. ఇప్పటివరకు ఇంటి నిర్మాణ బిల్లులు రాలేదు. మరో పదిమంది ఆర్థిక స్తోమత లేక నిర్మించుకోలేదు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, పెండింగ్ బిల్లులు మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. కే. కనకలక్ష్మి, రేవతి, పద్మ, రమ్య, కనుకవ్వ, ఎల్లవ్వ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

బోయినపల్లి: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల వద్ద రైతులు పశువులను ఉంచొద్దని మండల సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్ పేర్కొన్నారు. కోరెంకు చెందిన పాడిరైతు రోమాల అంజయ్య గేదె నెల రోజుల క్రితం విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా సోమవారం రూ.40 వేల చెక్కును సెస్ డైరెక్టర్ సుధాకర్ అందించారు. కోరెం సొసైటీ చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, నాయకులు గడ్డం తిరుపతిరెడ్డి, డబ్బు వెంకట్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులున్నారు.

క్షీరాభిషేకం

కోనరావుపేట: మంగళ్లపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక కొన్నేళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రోడ్డు సమస్యను గ్రామస్తులు వివరించగా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ రహదారికి రూ. కోటి 30 లక్షలు కేటాయించారు. పనులు రోడ్డు పనులు పూర్తయ్యాయి. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కుంకుమ పూజలు.. అన్నదానాలు



ముస్తాబాద్ గూడెంలో వినాయక మండపంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



తంగళ్లపల్లి : అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కోనరావుపేట/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/తంగళ్లపల్లి/వీర్నపల్లి/రుద్రంగి: కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ్లపల్లి, కనగర్తిలో అన్నదానం నిర్వహించారు. కొలనూర్‌లో శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో, మామిడిపల్లిలో కుంకుమపూజలు నిర్వహించారు. ముస్తాబాద్ మండలం గూడెంలో శివశంకర యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆయా గ్రామాల్లో కుంకుమపూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. హరిదాస్‌నగర్‌లో మాజీ జెడ్పీటీసీ ఇంట్లో వినాయకుని వద్ద కుంకుమ పూజ, అన్నదానం చేశారు.తంగళ్లపల్లి మండలకేంద్రంలోని సనాతన్ మండప్ వినాయక మండపంలో అన్నదానం చేశారు. వీర్నపల్లి మండలకేంద్రంలో వినాయక ఉత్సవ కమిటీ హనుమాన్ నగర్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. రుద్రంగి: మండలకేంద్రంలో మహాలక్ష్మి గంగపుత్ర కాలనీ విఘ్నేశ్వరుడి మండపం వద్ద సోమవారం 101 ప్రసాదాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల్లో అన్నదానం చేశారు. భక్తులు, తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలం నర్సక్కపేటలోని చింతకింది వినాయకుని వద్ద చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు, అనంతరం అన్నదానం నిర్వహించారు.



రుద్రంగిలో 101 రకాల నైవేద్యాలు

తెలంగాణ తల్లి విగ్రహం, చిత్రపటాలకు జలాభిషేకం



కోనరావుపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి జలాభిషేకం చేస్తున్న నాయకులు



తంగళ్లపల్లి బీఆర్‌ఎస్ నాయకులు..

వేములవాడ: బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం జలాలతో బీఆర్‌ఎస్ నాయకులు జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఈర్లపల్లి రాజు, నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, అంజద్‌పాషా, అసద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి గోదావరి జలాలతో అభిషేకాన్ని నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య మాట్లాడుతూ కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఎండగొడుతున్నారన్నారు. మల్కపేట ప్రాజెక్ట్‌ను నీటితో నింపాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

మధ్యమానేరుకు తరలిన నాయకులు

ఎల్లారెడ్డిపేట: మిడ్‌మానేరు జలాశయం వద్ద ఎల్లారెడ్డిపేట మండలం బీఆర్‌ఎస్ నాయకులు కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, నాయకులు హసన్, కిషన్, పుణ్యానాయక్, నర్సింలు, రాజునాయక్, సీత్యానాయక్, నమిలికొండ శ్రీనివాస్ తదితరులున్నారు.

తంగళ్లపల్లి: మిడ్ మానేరు జలాలతో తెలంగాణ తల్లి విగ్రహానికి జలాభిషేకం చేసేందుకు మండల బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ ఎంపీపీ పడిగెల మానస, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, నాయకులు అంకారపు రవీందర్, మాట్ల మధు, వేణుగోపాలరావు, శివజ్యోతి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు దోచుకునేందుకే కాళేశ్వరం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: లక్ష కోట్లు దోచుకునేందుకు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. మిడ్‌మానేరును ఎస్సారెస్పీ నీటితో నింపుతున్నట్లు పేర్కొన్నారు. ఆ పార్టీ నాయకుడు రొడ్డ రామచంద్రం మాట్లాడుతూ పదేళ్లుగా సిరిసిల్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కేటీఆర్ దళితులను ఇసుకలారీల కింద చంపించిండని, ఇసుక లారీలను అడ్డుకున్న వారిని ఇబ్బందులకు గురిచేశాడని ఆరోపించారు. సమావేశంలో ఎద్ల రాజ్‌కుమార్, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, బండారి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక క్యాంపు



వేములవాడరూరల్: వేములవాడ భవిత కేంద్రంలో సోమవారం దివ్యాంగ చిన్నారులకు ప్రత్యేక క్యాంపు భవిత కేంద్రం నిర్వాహకురాలు జయలక్ష్మి నిర్వహించారు. ఉపకార వేతనాలకు ముందస్తుగా ఈ క్యాంపు నిర్వహించగా కార్యక్రమానికి ఆలింకో, ముంబయి, ఢిల్లీ నుండి వైద్యులు హాజరయ్యారు. క్యాంపులో 80 మంది దివ్యాంగ విద్యార్థులు హాజరుకాగా వారిని ప్రత్యేకంగా గుర్తించి పరికరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఆఫీసర్ సదానందం, సతీశ్‌కుమార్, సీఆర్‌పీ కయ్యూం తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లిలో సోమవారం ఆయిల్‌పామ్ పంటపై ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులు లాభాలు సాధించవచ్చని మండల ఉద్యానశాఖ అధికారి లోకేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో సతీశ్, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

గంభీరావుపేట: ఎస్టీ జాబితా నుంచి మూడు వర్గాలైన లంబాడ, బంజారా, సుగాలి కులాలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన నాయకులు తమ వైఖరి మార్చుకోవాలని లంబాడ సంఘం నాయకులు అన్నారు. జగదాంబతండాలో వారు విలేకరులతో మాట్లాడారు. తమ జాతిని అవమానపరిస్తే ఊరుకునేది లేదన్నారు. ఎస్టీ కులాల మీద కుట్రలను మానుకోవాలన్నారు. నాయకులు ఆదివాసీ హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు అజ్మీర భాస్కర్ నాయక్, విఠల్ నాయక్, బాల్య నాయక్, అంబర్ నాయక్, బీమ్లా నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు

బోయినపల్లి: సీఎం రేవంత్ రెడ్డిపై మండలంలోని కొదురుపాకలో అనుచిత వ్యాఖ్యలు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంభీరావుపేట మండలకేంద్రానికి చెందిన లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ సోమవారం తెలిపారు. ఎస్సైకి ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం అంజయ్య, మాజీ జెడ్పీటీసీ పులి లక్ష్మీపతి, నాయకులు నాగుల వంశీ, మంద వెంకటేశ్, హమీద్, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.